సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం । 9 । జులై । 2023



మావుళ్లమ్మకు సారె

ఆకివీడు: ఆకివీడు ఉపేంద్ర భజన మండలి మహిళలు భీమవరం మావుళ్లమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.



సహస్ర దీపాలంకరణ

కాళ్ల: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవ, అష్టోత్తర శతనామార్చన, ఊంజల్ సేవలు శనివారం నేత్రపర్వంగా జరిగాయి.

వరాల వెంకన్నకు పూజలు



అత్తిలి: ఈడూరులో వరాల వెంకన్న ఆలయంలో అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన తరలివచ్చి స్వామిని దర్శించారు.

న్యూస్‌రీల్

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధం

ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు



కాంతంపాలెంలో వంతెనను ప్రారంభిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు

చింతలపూడి: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కోవడానికి వైఎస్సార్ సీపీ సిద్ధంగా ఉందని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని కాంతంపాలెం గ్రామంలో రూ.68 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన కల్వర్టు వంతెనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలు ఉంటే నాలుగున్నర కోట్ల మందికి నేరుగా పథకాలు అందాయన్నారు. ప్రజలు ఐదేళ్లు జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనం కోసమే ముఖ్యమంత్రి ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిశారని, రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు జరగబోవన్నారు. వైఎస్సార్ జయంతి రోజున ఇక్కడ వంతెన ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ముందుగా వెంకటాద్రిగూడెంలో పార్టీ నాయకులు కృష్ణారావు తండ్రిని ఆయన పరామర్శించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్‌బాబు, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ రాంబాబు నాయక్, సర్పంచ్ ఆర్‌వీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం స్థానిక పరివర్తన బధిరుల పాఠశాలలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు జీజేఏ స్టీవెన్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.సాంబశివరావు, వల్లమూడి రామ్మోహన రావు ఎన్నికయ్యారు. జిల్లా కోశాధికారిగా పి.అన్నాజీరావు, గౌరవాధ్యక్షుడిగా మాసగిరి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా తోట ఎడ్వర్డ్, కార్యదర్శిగా వి.విశ్వేశ్వరరావు, ప్రదీప్ ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, సీఎం జగన్ ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న విషయాన్ని ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లాలని కోరారు. ముందుగా వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఏలూరు అర్బన్ డీఐ జి.సాంబశివరావు, డీసీఈబీ కార్యదర్శి ఎ.సర్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా భూహక్కు-భూరక్ష

ఏలూరు(మెట్రో): జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష రీ సర్వే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని ఏలూరు ఆర్డీఓ కె.పెంచల్ కిషోర్ అధికారులను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష రీ సర్వే కార్యక్రమం అమలుపై ఏలూరు డివిజన్లలోని తహసీల్దార్లు, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బందితో కలెక్టరేట్‌లో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కిషోర్ మాట్లాడుతూ శతాబ్ద కాలం క్రితం చేసిన భూ సర్వే పనులను ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ ద్వారా రీ సర్వే చేపడుతున్నామన్నారు. కచ్చితత్వం, భూ తగాదాలకు తావులేకుండా సర్వే ఉంటుందన్నారు. రీ సర్వేపై సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నామన్నారు.



తాడేపల్లిగూడెం అర్బన్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ



తణుకు అర్బన్: బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ వంక



నరసాపురం : వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

సంక్షేమ శేఖరుడికి నీరాజనం

మదిమదిలో.. జనహృదిలో..

- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి
- వాడవాడలా జయంతి వేడుకలు
- భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు
- ఉమ్మడి జిల్లాలో ఘనంగా రైతు దినోత్సవం

సాక్షి ప్రతినిధి, ఏలూరు: అపరభగీరథుడు.. ఆరోగ్య ప్రదాత.. సంక్షేమ శేఖరుడు.. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికారు. నిను మరువలేము రాజన్నా.. అంటూ ఘన నివాళులర్పించారు. శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా వైఎస్సార్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన శిబిరాలు, రోగులకు పండ్లు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవాన్ని నిర్వహించింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వైఎస్సార్ పంటల బీమా పరిహారాన్ని రైతులకు అందించడంతో పాటు రెండు జిల్లాల్లో వైఎస్సార్ అగ్రిల్యాబ్‌లను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

- తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ ఐలండ్ సెంటర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకట్రామన్నగూడెం వైఎస్సార్ ఉద్యాన వర్సిటీలో జరిగిన రైతు దినోత్సవంలో మంత్రి కొట్టు పాల్గొన్నారు.
- తణుకు నియోజకవర్గంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. రక్తదాన, అన్నదాన శిబిరాలతో పాటు ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ పాల్గొన్నారు. ఇరగవరంలో డాక్టర్ వైఎస్సార్ అగ్రిల్యాబ్‌ను మంత్రి కారుమూరి ప్రారంభించారు.
- భీమవరంలోని గునుపూడిలో వైఎస్సార్ విగ్రహానికి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.



భీమవరం : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



పెనుమంట్ర : పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్: పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



ఉండి : పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

- నరసాపురంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ జ్ఞాన ముద్రలో ఉన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. నియోజకవర్గంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.
- ఆచంట నియోజకవర్గంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పెనుమంట్ర, పోడూరు మండలాల్లో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
- పాలకొల్లు నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ వైఎస్సార్ జయంతి వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు వైఎస్సార్ జంక్షన్‌లో జరిగిన కార్యక్రమం నిర్వహించారు.
- ఉండి నియోజకవర్గంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆకివీడు, ఉండి, పాలకోడేరు, కాళ్ల మండలాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించి సేవా కార్యక్రమాలు కొనసాగించారు.

ఏలూరు జిల్లాలో..

- ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో, ఫైర్ స్టేషన్ సెంటరులో వైఎస్సార్ జయంతి వేడుకలను పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.
- చింతలపూడిలో ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంతంపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీ కోటగిరి శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో పెదవేగి మండలం దుగ్గిరాల నుంచి పినకడిమి, కొప్పాక, పెదకడిమి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. గోపన్నపాలెంలో అగ్రిల్యాబ్‌ను ఎమ్మెల్యే కొఠారు ప్రారంభించారు.
- కైకలూరు సంత మార్కెట్‌లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రైతు దినోత్సవం సందర్భంగా ఏఎంసీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్ అగ్రిల్యాబ్‌ను వారు ప్రారంభించారు.
- పోలవరం నియోజకవర్గం బుట్టాయగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు దినోత్సవంలో రైతులకు పంటల బీమా పరిహారం చెక్కు అందించారు. కొయ్యలగూడెంలో అగ్రి ల్యాబ్‌ను ప్రారంభించారు.
- నూజివీడులో చినగాంధీబొమ్మ సెంటరు, ఆర్టీసీ బస్టాండ్ సెంటరులో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేబ్రోలులో సంచార జాతులకు చెందిన ఎనిమిది కుటుంబాలకు ఇళ్లు కట్టించి గృహప్రవేశాలు చేయించారు.

గ్లోబల్ వర్సిటీగా 'ఉద్యాన'ం



ఉద్యాన వర్సిటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని గ్లోబల్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. వెంకటరామన్నగూడెంలోని ఉద్యాన వర్సిటీలో శనివారం రైతు దినోత్సవాన్ని వీసీ టి.జానకిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ వర్సిటీలో పరిశోధనలు, అభివృద్ధి విభాగం మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. చిరుధాన్యాల పంటలను పండించాలన్నారు. మహానేత వైఎస్సార్ సహకారంతో ఇక్కడ వర్సిటీని స్థాపించగలిగామన్నారు. రైతుల కష్టాలను తీర్చేందుకు వైఎస్సార్ దృఢ సంకల్పంతో పనిచేశారన్నారు. ఆయన బాటలోనే తనయుడు సీఎం వైఎస్ జగన్ కూడా రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారన్నారు. రైతు భరోసా కేంద్రాలు, ధరల స్థిరీకరణ నిధి, మద్దతు ధరలు, ఉచిత పంటల బీమా, వైఎస్సార్ రైతు భరోసా వంటి పథకాలతో రైతులను ఆదుకుంటున్నారన్నారు. ప్రస్తుతం 216 ఎకరాల్లో ఉన్న ఉద్యాన వర్సిటీకి మరిన్ని భూముల అవసరం ఉందన్నారు. ఇక్కడ ఉన్న 1,400 ఎకరాల్లో అటవీ భూములను డీ-నోటిఫై చేస్తే యూనివర్సిటీకి మరిన్ని భూములు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్సిటీలో యోగ ముద్రలో ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని నెలకొల్పుతున్నామన్నారు. అనంతరం వంటల పోటీల్లో విజేతలకు మంత్రి కొట్టు బహుమతులు అందించారు. జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి సంపత్‌కుమార్, వైఎస్ ఎంపీపీ సూర్పన రామకృష్ణ, సర్పంచ్ పాలిమోను నాగ అంజూష, రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ఇరగవరం: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఇరగవరంలో సుమారు రూ.50 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌ను ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అగ్రిల్యాబ్‌లో రైతులకు అందించనున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ ప్రతి నియోజకవర్గానికి ఒక అగ్రిల్యాబ్‌ను మంజూరు చేశారన్నారు. గత పాలకులు వ్యవసాయం దండగ అంటే.. సీఎం జగన్ పండుగ చేస్తున్నారన్నారు. గత రబీలో తడిసిన, ముక్కలైన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి కొనుగోలు చేసి వారం రోజుల్లోనే వారి ఖాతాల్లోకి సొమ్ములు జమచేశామన్నారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి గడువుకు ముందే సొమ్ములు అందించేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. తమది రైతు కష్టం తెలిసిన ప్రభుత్వమన్నారు. అనంతరం కొత్తపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓ రైతు ఫారంలో ఉన్న పుంగనూరు ఆవును పరిశీలించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ గుబ్బల తమ్మయ్య, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంటేశ్వరరావు, ఏఓ వై.రాఘవేంద్ర వారి వెంట ఉన్నారు.



ఇరగవరంలో అగ్రిల్యాబ్‌లో పరికరాలను పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ వంక

2,922 మంది రైతులకు పంటల బీమా

కలెక్టర్ ప్రశాంతి

సాక్షి, భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, దీనిలో భాగంగా గతేడాది ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా జిల్లాలో 2,922 మంది రైతులకు రూ.1.62 కోట్లు జమచేస్తున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శనివారం భీమవరం కలెక్టరేట్‌లో రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా నమూనా చెక్కు అందించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో భీమవరం, ఇరగవరం, పాలకొల్లు ప్రాంతాల్లో సమీకృత వ్యవసాయ ప్రయోగశాల కేంద్రాలను నిర్మించామని, ఒక్కో కేంద్రానికి రూ.1.50 కోట్లు నిధులు వెచ్చించామన్నారు. ఇక్కడ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల పరీక్షలతో పాటు పశుసంవర్ధకశాఖకు సంబంధించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తారన్నారు. ఉచిత పంటల బీమా పథకంలో జిల్లాకు సంబంధించి ప్రభుత్వం రూ.46.56 కోట్లను ప్రీమియంగా చెల్లించిందన్నారు. 2023-24లో వైఎస్సార్ రైతు భరోసా కింద 1.18 లక్షల లబ్ధిదారులకు రూ.88.58 కోట్లు అందించామన్నారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. డీఆర్వో కె.కృష్ణవేణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కేఏఎస్ఎస్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎ.దుర్గేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి కె.మురళీకృష్ణ, మత్స్యశాఖ అధికారి ప్రసాద్, డీసీఓ రవికుమార్ పాల్గొన్నారు.



పంటల బీమా చెక్కు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

క్లుప్తంగా

చినవెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హారికి స్వామివారి మెమెంటో అందజేస్తున్న దేవస్థానం ఏఈఓ నటరాజారావు

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి శనివారం సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఆలయ ఏఈఓ పి.నటరాజారావు స్వామివారి మెమెంటో, ప్రసాదాలను అందజేశారు.

ఆచార్యుల తీరుతో అలజడి

- 'నన్నయ'లో ఇష్టారాజ్యంగా కొందరు ఆచార్యుల ప్రవర్తన
- దూషణల పర్వంతో విద్యార్థుల్లో మనస్తాపం
- సస్పెండైనా రాజకీయ అండతో మారని శైలి



తాడేపల్లిగూడెంలో ఆదికవి నన్నయ ప్రాంగణం

తాడేపల్లిగూడెం: స్థానిక నన్నయ్య విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కొందరి ఆచార్యుల వ్యవహారశైలిపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెప్పినట్టు వినకపోతే తామేంటో చూపిస్తామంటూ హెచ్చరికలు చేస్తూ మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని విద్యార్థులు బాహాటంగానే చెబుతున్నారు. కొందరు ఆచార్యులు శ్రుతిమించి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని వాపోతున్నారు. ల్యాబ్ రికార్డులు చించేచి మళ్లీ రాయాలంటూ హుకుం జారీ చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. విద్యార్థుల సెల్‌ఫోన్‌లలో వ్యక్తిగత విషయాలపై కూడా అనుచితంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థులు గతంలో ఇక్కడి ఓ ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకువెళ్లారు. రాజకీయ అండదండలు కలిగినట్టుగా చెబుతున్న సదరు సహాయ ఆచార్యుడు ఎన్ని తప్పులు చేసినా నాయకుల అండదండలతో ఉద్యోగంలో కొనసాగుతున్నారనే బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. అర్హత లేకుండానే ఉద్యోగంలోకి వచ్చి ఆరోపణలపై సస్పెండై, తిరిగి మళ్లీ లాబీయింగ్ ద్వారా పోస్టింగ్ తెచ్చుకున్నట్టుగా చెబుతున్నారు. తిరిగి ఉద్యోగంలో చేరినా ఇతని వ్యవహార శైలిలో మాత్రం మార్పు రాలేదని అంటున్నారు. విద్యార్థినులతో కూడా అనుచితంగా ప్రవర్తిస్తూ వారి వ్యక్తిగత విషయాలను బహిరంగ పరుస్తున్నారని చెబుతున్నారు.

అర్హత లేకుండానే..

ఆంధ్రా యూనివర్సిటీ ఫార్మస్యూటికల్ సైన్సెస్ విభాగంలో పీహెచ్‌డీ ఫుల్ టైం, పార్ట్ టైం కోసం ప్రకటించిన అభ్యర్థులలో ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ సహాయ ఆచార్యుడు ఫుల్‌టైం స్కాలర్‌గా ఎన్‌రోల్ అయ్యారు. పీహెచ్‌డీ పూర్తి చేసి, సబ్‌మిట్ చేస్తే కాని సహాయ ఆచార్యునిగా ఉద్యోగం దక్కే అవకాశం లేదు. కానీ ఈ సహాయ ఆచార్యునికి ఇవేమి జరుగకుండానే, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీకి గంగారావు భట్టు రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో అడహాక్ పద్ధతిలో గూడెం క్యాంపస్‌లో సహాయ ఆచార్యునిగా పోస్టింగ్‌ను 2020లో ఇవ్వడం గమనార్హం. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి విద్యార్థులతో అనుచితంగా వ్యవహరిస్తుంటడం పరిపాటిగా మారింది. కొంతకాలం అనంతరం విద్యార్థులు విసిగి ఫిర్యాదు చేయడంతో ఈ ఏడాది జనవరిలో ఇతనిని సస్పెండ్ చేశారని చెబుతున్నారు. అయితే తనకున్న రాజకీయ పలుకుబడితో ఫిబ్రవరిలో సస్పెన్షన్‌ను ఎత్తి వేయించుకుని, రాజమండ్రిలో పోస్టింగ్‌లో చేరి ఐదు నెలల పాటు అక్కడే పనిచేసి గురువారం తిరిగి గూడెంలోని నన్నయ క్యాంపస్‌కు రావడంతో విద్యార్థుల్లో అలజడి మొదలైంది. దీంతో ఈ సహాయ ఆచార్యుడు మా కొద్దంటూ విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు.

ఆది నుంచి మరకలే

ఉన్నత విద్య గ్రామీణ ప్రాంతాలకు అందించాలనే సంకల్పంతో ప్రస్తుత డిప్యూటీ ముఖ్యమంత్రి, కొట్టు సత్యనారాయణ తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో రాజీవ్ పల్లెబాట సందర్భంగా విమానాశ్రయ భూములను 100 ఎకరాలు కేటాయించి ఏయూ పీజీ క్యాంపస్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారు. అప్పట్లో ఏయూ పరిధిలో ఉన్న ఈ ప్రాంగణానికి ప్రత్యేకాధికారి ఉండేవారు. అయితే అక్రమాల అడ్డాగా క్యాంపస్ మారడంతో గతంలో విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో రాత్రి వేళల్లో మందు పార్టీలు, అసాంఘిక కార్యకలాపాలకు ఈ క్యాంపస్ అడ్డాగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఏయూ నుంచి నన్నయకు ఈ ప్రాంగణం బదలాయించిన తర్వాత కూడా కొందరి కీచక వ్యవహారాలు తగ్గలేదు. 2018లో ఒక ల్యాబ్‌లో క్లాసుకు వెళ్లిన విద్యార్థిపై సంబంధిత ఆచార్యుడు అనుచితంగా వ్యవహరించడం, విషయం బహిర్గతం కావడం, కమిటీ ఏర్పాటు చేయడం, విషయం న్యాయస్థానం వరకు వెళ్లింది. ఇదే ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిని కూడా ఇటీవలే ఇక్కడ క్లీన్‌చిట్ ఇచ్చి చేర్చుకున్నారని చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

క్యాంపస్‌లో ఒకరంటే ఒకరికి పడకే అనవసర విషయాలపై రాద్ధాంతం చేస్తున్నారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే పనిలో సహాయ ఆచార్యులు వ్యవహరించిన సందర్భాలలో బాధ్యులపై చర్యలు తీసుకున్నాం. ప్రాంగణం మార్చాం. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం.

– కె.శ్రీరమేష్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

చెస్ జిల్లా పోటీల్లో విజేతలు వీరే



జిల్లా స్థాయి చెస్ పోటీల్లో విజేతలు

పాలకొల్లు సెంట్రల్: జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో పది మంది క్రీడాకారులు విజేతలుగా నిలిచారని చదరంగం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాదాసు కిషోర్ చెప్పారు. శనివారం స్థానిక యూరో కిడ్స్‌లో జిల్లా స్థాయి ర్యాపిడ్, బ్రిడ్జ్ చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 52 మంది క్రీడాకారులు పాల్గొన్నారని కిషోర్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 22, 23 తేదీల్లో భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటారన్నారు. బ్రిడ్జ్ విభాగంలో డి.సూర్యనారాయణ, జి.రాఘవేంద్ర వశిష్ట, ఏపీఎస్ఎస్ శరణ్, ఏఎస్‌వీఆర్ కార్తీక్, పి.సహస్ర వర్మ, ర్యాపిడ్ విభాగంలో ఎం.శ్రీఉద్భవ్, టి.జీవన్‌సాయి, పి.యశ్వితవర్మ, ఏపీఎస్ఎస్ శరణ్, ఎం.రిషి శ్రీవాత్సవ్ విజేతలుగా నిలిచారన్నారు.

భక్తుడి పర్సు చోరీ..

పోలీసుల అదుపులో ముగ్గురు మహిళలు



పోలీసులు అదుపులో ఉన్న మహిళలు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయంలో ఒక భక్తుడి జేబులోని పర్సును దొంగిలించిన ముగ్గురు మహిళలపై శనివారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయవాడలోని తాడిగడపకు చెందిన కర్రి సతీష్ చినవెంకన్న దర్శనార్థం కుటుంబ సమేతంగా ఉదయం ఆలయానికి వచ్చాడు. ఆ సమయంలో తాడేపల్లిగూడెంకు చెందిన ఉయ్యాల సాయికుమారి, యర్రసాని వరలక్ష్మి, ఉయ్యాల దుర్గమ్మలు సతీష్ జేబులోని పర్సును దొంగిలించారు. అది గమనించిన సతీష్ దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో వారిని పట్టుకుని, పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. తస్కరణకు గురైన పర్సులో రూ.10 వేలు నగదు ఉన్నట్టు బాధిత భక్తుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఆషాఢంలోనూ తగ్గని భక్తుల రద్దీ



శ్రీవారి ఆలయంలో కిటకిటలాడుతున్న భక్తులు

ద్వారకాతిరుమల: ఆషాఢమాసం అయినప్పటికీ చినవెంకన్న క్షేత్రంలో భక్తుల రద్దీ తగ్గడంలేదు. శ్రీవారికి ప్రీతికరమైన రోజు కావడంతో శనివారం వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. వైకుంఠం క్యూకాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, అనివేటి మండపం, తూర్పురాజగోపుర ప్రాంతం, కేశఖండనశాల తదితర విభాగాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ఆవరణలో పలు భజన మండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.

గడపగడపకు సంక్షేమం



పెంటపాడు : రామచంద్రపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తణుకు టౌన్ : తణుకులోని వెంకట్రాయపురం ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హరిశ్చంద్ర టవర్స్ నివాసితులకు సంక్షేమ పథకాల బ్రోచర్లను అందిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

నేత్రపర్వంగా మద్ది అంజన్న కల్యాణం



జంగారెడ్డిగూడెం రూరల్: ఆంజనేయస్వామి జన్మ నక్షత్రం పూర్వాభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురవాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామివారి క్షేత్రంలో శనివారం నిర్వహించిన సువర్చలా హనుమద్ కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు మల్నీడి బాబి, మానికల బ్రహ్మానందం, ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ట్రాక్టర్ బోల్తా

కుక్కునూరు : కుక్కునూరులో ఓ పెట్రోల్ బంక్ వద్ద శనివారం ట్రాక్టర్ బోల్తా పడింది. కుక్కునూరు నుంచి ఆయిల్‌పామ్ గెలల లోడుతో అశ్వారావుపేటకు వెళ్తున్న ట్రాక్టర్ కుక్కునూరు వచ్చేసరికి గుంతలో వర్షం నీరు నిలిచిపోవడంతో డ్రైవర్ గుంత లోతు గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎవరికీ గాయాలు కాలేదు.

క్లుప్తంగా

యువత సేవా రంగంలో ముందుండాలి



లియోక్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీటీసీ): వశిష్ఠ లియో క్లబ్ సేవలను విస్తృతం చేస్తామని లయన్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు అన్నారు. పట్టణంలోని లార్డ్స్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హోంలో శనివారం విద్యార్థులకు క్లబ్ తరుపున స్నాక్స్, డ్రింక్స్ అందజేశారు. క్లబ్ ఉపాధ్యక్షుడు కార్తీక, సంపత్‌లు బెడ్ షీట్లు అందించారు. పేరిచర్ల మాట్లాడుతూ యువత సేవా రంగంలో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గా, యర్రా ఆంజనేయ స్వామి, సాయి, సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి



తణుకు మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

తణుకు టౌన్: బడిఈడు కలిగిన బాల, బాలికలందరూ పాఠశాలల్లోనే ఉండాలని, అందుకు సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలు కృషి చేయాలని ఎంపీడీవో పీ. శ్రీనివాసరావు కోరారు. శనివారం తణుకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల 1వ ఎంఈవో టీ మురళీ సత్యనారాయణ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఆనంద్



నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీటీసీ): ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తాడేపల్లిగూడెంనకు చెందిన నున్న ఆనంద్, నున్న బాల త్రిపుర సుందరరావులు ఎంపికయ్యారు. నియమాక పత్రాలను మహాసభ అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు చేతుల మీదుగా శనివారం కై కరం గ్రామంలో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, సుందరరావులను పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు అభినందించారు.

జ్యోతి బసు ఆశయ సాధనకు కృషి చేయాలి



జ్యోతి బసు జయంతి సభలో పాల్గొన్న కార్మికులు

తాడేపల్లిగూడెం (టీటీసీ): కార్మిక నేత, ప్రజాబంధు, దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన ప్రజా నాయకుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి కామ్రేడ్ కిరణ్ జ్యోతి బసు 109వ జయంతి సభ తాడేపల్లిగూడెంలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ జ్యోతి బసు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణలు మాట్లాడుతూ సాయుధ పోరాటాలు జ్యోతి బసుకు విద్యార్థి దశ నుంచే స్ఫూర్తి నిచ్చాయని తెలిపారు. బసు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జి.నాగేశ్వరరావు, ఎన్.కృష్ణ, జి.సతీష్, రమణ, నాగేంద్రబాబు వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

కాళ్ల : కాళ్ల మండలం పెద అమిరం గ్రామంలో నియోజకవర్గస్థాయిలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ సీపీ క్యాంప్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు. నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్రీయ రహదారిని అనుకుని పెదఅమిరం గ్రామంలో నూతన కార్యాలయం నిర్మించారు. ఈ కార్యాలయాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషేన్ రాజు, మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, పేర్ని నాని, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు రైతు సూర్య ప్రకాష్‌రావు, మేడిది జాన్సన్, గోకరాజు రామరాజు, పాతపాటి శ్రీనివాసరాజు హాజరవుతారని తెలిపారు.



తాడేపల్లిగూడెం రూరల్: నవాబుపాలెంలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు



అత్తిలి: వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకు కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇరగవరం: కొత్తపాడులో దుప్పట్లు పంపిణీ చేస్తున్న మంత్రి కారుమూరి



తణుకు టౌన్: పైడిపర్రులోని వైఎస్సార్ స్మారక స్థూపం వద్ద కేకును కట్ చేస్తున్న వైసీపీ నాయకులు



పెంటపాడు: కళాశాల సెంటర్‌లో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్

తణుకు అర్బన్: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్ అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం స్థానిక జెడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రాంతంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించడంలో పాదయాత్రతో రాజకీయాల్లో నూతన ఒరవడిని తీసుకువచ్చిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు.

ఆరోగ్యశ్రీ ప్రదాత వైఎస్సార్...

రాజకీయాల్లో స్పష్టమైన మార్పు తీసుకువచ్చిన మహనీయుడు వైఎస్సార్ అని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. ఆయన ఆలోచనల ద్వారా ప్రత్యేకంగా పథకాలను సృష్టించి పేద వర్గాలను ఆదుకున్నారని అన్నారు.

సేవా కార్యక్రమాలు..

పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుగా తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రాంతంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ, రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో పార్టీ శ్రేణులు రక్తదానం నిర్వహించారు. మధ్యాహ్నం సంధ్యాజ్యోతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనవసతి ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందర రామరాజు, యిండుగపల్లి బలరామకృష్ణ, కర్రి కాశీరెడ్డి, మెహర్ అన్సారీ, నూకల కనకదుర్గ, బోడపాటి వీర్రాజు, పొట్ల సురేష్, జంగం ఆనంద్‌కుమార్, ములగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

తాడేపల్లిగూడెం అర్బన్ : డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి శకం చిరస్మరణీయమని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ ఐలాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, ముప్పిడి సంపత్‌కుమార్, వెలిశెట్టి నరేంద్ర, గుండుమోగుల సాంబయ్య, మునగాల బాబ్జి, బోణం విజయనిర్మల, నూనె రాధ, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి........

ఇరగవరం: చిరస్మరణీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఇరవరం మండలంలోని ఇరగవరం, ఏలేటిపాడు, కె ఇల్లిందలపర్రు, కె కుముదువల్లి, రాపాకా, కాకిలేరు, కత్తవపాడు, తూర్పు విప్పార్రు, పేకేరు, అయిన పర్రు, అయితంపూడి, ఓగిడి, గోటేరు, కావలిపురం, పొదలాడ, కంతేరు, అర్జునుడుపాలెం, సూరంపూడి, గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు. కొత్తపాడు గ్రామంలో సుమారు వంద మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగ తాయారు, సొసైటీ అధ్యక్షులు పెన్మెత్స రామభద్ర రాజు, మల్లిరెడ్డి నాగార్జున, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, రేలంగి పార్టీ అధ్యక్షుడు పులుపు అనిల్, కొవ్వూరి శ్రీనివాస రెడ్డి, మేడపాటి దినేష్ రెడ్డి, చోడే జోషి, నల్ల మిల్లి బాల కృష్ణ రెడ్డి, గుత్తుల గణేష్, కుడిపూడి శ్రీనివాస్,ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తణుకు అర్బన్: వైఎస్సార్ విగ్రహం వద్ద కేకును కట్ చేస్తున్న మంత్రి కారుమూరి



తాడేపల్లిగూడెం అర్బన్: మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్

తాడేపల్లిగూడెం (టీటీసీ): పేదల పాలిట పెన్నిధి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండుబోగుల నాగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరక్టర్ కోడే శ్రీనివాస్, పెనుగొండ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ సింగం సుబ్బారావు, 12వ వార్డు ఇంచార్జి చామన సూర్యచంద్రరావు, ఆలం కొండ, శ్యామల ప్రసాద్, దూద్ భాష, చింతకాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విజిలెన్స్ అండ్ మోనటరింగ్, 13వ వార్డు ఇంచార్జి తెన్నేటి జగజ్జీవన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో వైఎస్సార్ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్

అత్తిలి: ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకను శనివారం అత్తిలిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ అబీబుద్దీన్, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జేసీఎస్ మండల కన్వీనర్ పెన్మెత్స రామరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షుడు శింగంశెట్టి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, మండలపార్టీ నాయకులు రంభ సూరిబాబు, గారపాటి నాగరాజు, కోరుకొల్లు వెంకట్రావు, కంకటాల సతీష్, ఆకుల చినబాబు, కాసగాని అబ్బులు, చిటకన వెంకట్రావు, రంభ రాంబాబు, బుడితి సుజన్‌కుమార్, బుంగా పద్మారావు, కాసగాని చిన్నా, సంపత్‌కుమార్, కొమ్మర రామారావు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

తణుకు టౌన్: జననేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు తణుకు మండలంలోని పలు గ్రామాల్లో రైతు దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. శనివారం తణుకు పైడిపర్రులోని వైఎస్సార్ స్మారక స్థూపం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు చీర్ల రాధయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చీర్ల పద్మశ్రీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కాళ్ల సన్యాసిరావు, మండల ఎస్సీ సెల అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దువ్వ గ్రామంలో గ్రామ సర్పంచ్ అడ్డా బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జనహిత నేత వైఎస్సార్

తాడేపల్లిగూడెం రూరల్: ప్రజాసంక్షేమం కోరుకునే నాయకుడు దివంగత వైఎస్సార్ అని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని పుల్లాయగూడెం, నవాబుపాలెం, జగన్నాథపురం, బంగారుగూడెం, ఆరుగొలను, కొమ్ముగూడెం, కృష్ణాయపాలెం, మోదుగ గుంట, ఉప్పరగూడెం తదితర గ్రామాల్లో దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురంలో సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, ఎమ్పీటీసీ నార్ని రవికాంత నాగేశ్వరరావు (నాగులు), మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, ఎమ్పీటీసీ, నార్ని శంకరరావు, కొమ్ముగూడెంలో వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, కొమ్ముగూడెం సొసైటీ అధ్యక్షుడు వెలిశెట్టి నరేంద్రకుమార్, దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ రాష్ట్ర కోశాధికారి కొల్లా విజయలక్ష్మికుమారి, చీకట్ల మల్లేశ్వరరావు, సబ్బితి బ్రహ్మయ్య, ఆరేపల్లి సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా జయంతి వేడుకలు

పెంటపాడు: పెంటపాడు మండలంలో వైస్సార్ 74వ జయంతి పురస్కరించుకొని రైతు దినోత్సవ వేడుకలు శనివారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి నల్లమిల్లి విజయానందరెడ్డి గూడెం ఏఎంసీ వైస్ చైర్మన్ జామి కృష్ణ, పార్టీ నాయకులు బర్ల జయరాంబాబు, కర్రి వరహాలరెడ్డి, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, వెలగల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు కొవ్వూరి బాస్కరరెడ్డి, కర్రి పృధ్వికుమార్ రెడ్డి, సుధా శ్రీనివాసరెడ్డి, ఎస్సీ నాయకులు దేవాబత్తుల బాబి, మారంపూడి ఏసు, తదితరులు పాల్గొన్నారు.

కొండేపాడులో: కొండేపాడులోని రైతుసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు మద్రే కృష్ణమూర్తి, పాలా గణపతి, దేవరశెట్టి రాంబాబు, పంపన రాంబాబు, గోడే శ్రీను, వద్రే రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామచంద్రపురం గ్రామంలో పార్టీ బీసీ సంఘ నాయకులు చల్లా లింగమూర్తి, మాజీ సర్పంచ్ చల్లా కుమారస్వామి తదితరుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ, పంచాయతీ శాఖ, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- 16వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



6వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శనివారం సాయంత్రం తణుకు పట్టణ పరిధిలోని 16వ వార్డు వెంకట్రాయపురం ప్రాంతంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా పలు అపార్ట్‌మెంట్ వాసులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకట్రాయపురం ప్రాంత మహిళలు మంత్రి కారుమూరికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లను రూ. 470 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తణుకు నియోజవకర్గంలోని రేలంగి, లంకలకోడేరు రోడ్డు 22 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. నిడదవోలు - నరసాపురం రోడ్డును ఇరగవరం మండల పరిధిలో రూ. 12 కోట్లతో విస్తరించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, నాయకులు కర్రి కాశిరెడ్డి, గుబ్బల సూర్యచంద్రరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూకల కనక దుర్గ, యల్లమిల్లి రమేష్ బాబు, కుడిపూడి చంద్రరావు, ములగాల శ్రీనివాసు, మున్సిపల్ ఏఈలు, వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- రామచంద్రపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం



రామచంద్రపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొట్టు

పెంటపాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. రామచంద్రపురం గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయం, చెట్టు సెంటర్, ఎస్సీపేట, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముందుగా మీనవిల్లూరు గ్రామంలో సచివాలయాన్ని, రామచంద్రపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు. బి. కొండేపాడు గ్రామంలో శెట్టిబలిజ పేట, పెరికల రామాలయాల వద్ద రెండో రోజు గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు పథకాలు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అధికారమే కోసం అడ్డదారులు తొక్కుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు స్వలాభాన్ని పవన్ సమర్థించడం అవివేకమని పేర్కొన్నారు. ప్రశ్నించడానికి రాజకీయ పార్టీని పెట్టానని చెప్పుకొంటున్న పవన్ కల్యాణ్ అధర్మానికి కొమ్ముకాసి జగన్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. టీడీపీ దోపిడీ పాలనలో ప్రశ్నించని పవన్‌ను ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలన్నారు. పవన్ మాటను ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చల్లా లింగమూర్తి, మాజీ సర్పంచ్ చల్లా కుమారస్వామి, సర్పంచ్ చల్లా నాగమణి, ఎంపీపీ దాసరి హైమావతి, సొసైటీల అధ్యక్షుడు దేవ వెంకటరమణ, గుండుమోగుల సాంబయ్య, ములగాల రామసత్యనారాయణ, నల్లమిల్లి విజయ్ ఆనంద్‌రెడ్డి, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, రెడ్డి సూరిబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు దాసరి ప్రవీణ, తహసిల్దార్ జీవీ శేషగిరిరావు, ఎంపీడీవో బాలాజీ, పలు శాఖల ఏఈలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అన్నివర్గాలకూ జగనన్న సురక్షతో మేలు



తాడేపల్లిగూడెం మండలం కొత్తూరులో అర్జీదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులు, కౌలు రైతులకు అన్నివిధాల జగనన్న సురక్ష కార్యక్రమం మేలు చేకూరుస్తుందని ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తూరు, పట్టింపాలెం గ్రామాల్లో జగనన్న సురక్షక్యాంపులను నిర్వహించారు. కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వనాథ్ మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారథులు ప్రతీ ఇంటికి తిరిగి ప్రజల అవసరాలను తెలుసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులను గుర్తించి, వారికి అవసరమైన ధ్రువపత్రాలను ఉచితంగా అందజేయాలన్నారు. గ్రామ సర్పంచ్ కూడవల్లి హనుమంతరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ కౌలు రైతులు ప్రతీ ఒక్కరూ తమ పేరున సీసీఆర్‌సీ కార్డులను పొందాలని సూచించారు. సీసీఆర్‌సీ కార్డు ఉన్న వారి నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15వ తేది నుంచి ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. విద్యుత్ ఏఈ అల్లు రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్‌ను పొదుపుగా వాడటం వల్ల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అదే విధంగా ఐఎస్ఐ మార్కు ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులను వినియోగించాలని సూచించారు. అనంతరం 671మందికి వివిధరకాల ధ్రువపత్రాలను అందజేశారు. పట్టింపాలెంలో తహసీల్దార్ వై.దుర్గాకిషోర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, ఎమ్పీటీసీ జంపెల్ల సత్యవతి, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నందన్‌రావు, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

శశి విద్యా సంస్థల వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

తాడేపల్లిగూడెం (టీటీసీ): నిబంధనలకు విరుద్ధంగా రెండోవ శనివారం విద్యా సంస్థ నిర్వహించడం, అధిక ఫీజులు వసూలు చేయడం వంటి వాటిని నిరసిస్తూ శనివారం పట్టణంలోని శశి విద్యా సంస్థల వద్ద ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమయం, వేళలను పాటించకుండా విద్యా సంస్థ నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫాంలు విక్రయించడం శోచనీయం అన్నారు. వెంటనే ఆర్ఎంఓ, విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఎం.సత్య, వెంకటేష్, పి.శివ, శశి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. స్థానిక బలుసులమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో 10, 11, 12 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా.అనపర్తి శామ్యూల్ మాట్లాడుతూ శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమలో మూడు వార్డులకు సంబంధించి 1,115 ధ్రువపత్రాలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్రి భాస్కరరావు, చామన సూర్యచంద్రరావు, అడ్డాల నర్సింహారావు, కోడే శ్రీను, మున్సిపల్ ఇంజినీరు బి మురళీకృష్ణ, బోణం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఉపముఖ్యమంత్రి కొట్టు సాయం

తాడేపల్లిగూడెం అర్బన్ : చిన్నారుల పరిస్థితిని చూసి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రంగా చలించారు. వారిని ఆదుకునేందుకు ఆపన్నహస్తం అందించారు. ఆ ఇద్దరి చిన్నారుల గురించి తెలుసుకుంటే హృదయం ద్రవించకమానదు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన వారు. ఆ చిన్నారులు ఇద్దరు రెండు రోజుల క్రితం జగ్గన్నపేటలో మంత్రి కొట్టు సత్యనారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జగన్నపేటకు చెందిన మైలవరపు శ్రీనివాస్, సుజాత దంపతుల కుమార్తె మారియా రాణికి పుట్టుకతోనే గుండెకు సంబంధించి రెండు వాల్వులతో జన్మించింది. అదే గ్రామానికి చెందిన చింతల నాజు, కమల దంపతులు 9 ఏళ్ల కుమారుడు చింతల సుబ్రహ్మణ్యం హిమోఫిలియా వ్యాధితో బాధపడుతున్నాడు. వీరిద్దరి తల్లిదండ్రులు కూలీనాలీ చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారి పిల్లలకు వైద్యం చేయించుకొనే స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల జగన్నపేటలో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి కొట్టుకు వారి బాధలను తెలియచేశారు. తమకు సాయం అందించాలని శుక్రవారం మంత్రి కొట్టును స్వగృహం వద్ద కలిశారు. దీనికి స్పందించిన కొట్టు చిన్నారులకు వైద్య అవసరాలకు వారి కుటుంబాలకు డీఎంహెచ్ఓ పింఛన్ అందించాలని అధికారులను ఆదేశించారు.